ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్, సంగ్రూర్

వర్సెస్

గుర్జిత్ సింగ్ సంధు మరియు ఇతరులు.

జనవరి 15,1996

[కె. రామస్వామి మరియు జి. బి. పట్ట నాయక్, జెజె.]

భూసేకరణ చట్టము, 1894 :

ఎస్. 23 (1ఎ) – అదనపు మొత్తం – అర్హత– చట్టము 68/1984 సవరించడానికి ముందు ప్రకటన

మరియు తీర్పు – అందుచేత హక్కుదారులకు అదనపు మొత్తానికి అర్హులు కారు.

**పౌర అప్పీల్ న్యాయ నిర్ణయ పరిధి** : సివిల్ అప్పీల్ నెం. 2618/1996.

తేదీ 06.07.1993 న పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు ఎల్.పి.ఎ.నెం.9/1991 లో ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వుల నుండి.

అప్పీలుదారు తరపున ఎస్. సి. పటేల్.

ప్రతివాదుల తరఫున కె.ఆర్.రాజశేఖరన్ పిళ్ళై.

న్యాయస్థానం ఈ క్రింది ఉత్తర్వు వెలువరించింది:

అనుమతి మంజూరు చేయబడింది.

కక్షిదారుల తరపున న్యాయవాదుల వాదనలు విన్నారు.

5వ , 6వ మరియు 14 నుండి 18వ ప్రతివాదుల తరపున గౌరవ న్యాయవాది శ్రీ కె. ఆర్. ఆర్. పిళ్ళై హాజరవుతున్నారు. 1వ , 3వ , 4వ మరియు 7 నుండి 13వ ప్రతివాదులకు 29.3.1994న నోటీసు పంపబడింది, కానీ ఈ రోజు వరకు వారు వ్యక్తిగతంగా లేదా వారి న్యాయవాది ద్వారా హాజరు కాలేదు. రసీదు పత్రాలు (అక్నాలెడ్జ్‌మెంట్) అందలేదు. అందుచేత, వారు అంద చేయబడ్డవారని భావించాలి.

31.3.1994న 2వ ప్రతివాది అందుకోబడ్డాడు. అతను వ్యక్తిగతంగా లేదా తన న్యాయవాది ద్వారా హాజరు కావడం లేదు.

చట్టం 68/1984 ద్వారా సవరించబడిన భూసేకరణ చట్టం, 1894లోని సెక్షన్ 23(1ఎ) ప్రకారం ప్రతివాదులు అదనపు మొత్తానికి అర్హులు కాదా అనేది వివాదం. కలెక్టర్ తీర్పు సెప్టెంబర్ 10, 1979 నాటిది కాగా, సెక్షన్ 4(1) క్రింద ప్రకటన జనవరి 28, 1978న ప్రచురించబడింది. ఈ పరిస్థితులలో, ప్రతివాదులు చట్టంలోని సెక్షన్ 23(1ఎ) ప్రకారం అదనపు మొత్తానికి అర్హులు కారు.

అప్పీల్ తదనుగుణంగా పైన పేర్కొన్న మేర అనుమతించబడుతుంది. ఖర్చులు లేవు.

జి.ఎస్. అప్పీ అనుమతించబడింది.

★★★